# అసత్య ప్రచారాలను నమ్మవద్దు

- తప్పుడు వార్తలు ప్రచారం చేసే వారిపై కఠిన చర్యలు : జిల్లా ఎస్పీ జానకి



**మహబూబ్‌నగర్, జూన్ 16 ( ప్రజా జ్యోతి బ్యూరో)** సోషల్ మీడియాలో అసత్య ప్రచారాలు, తప్పుడు వార్తలు వ్యాప్తి చేసే వారిపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ దరావత్ జానకి హెచ్చరించారు. సోమవారం మహబూబ్‌నగర్ పట్టణంలోని ఎస్‌వీఎస్ హాస్పిటల్ సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదం అనంతరం ఇద్దరు వ్యక్తుల మధ్య ఘర్షణ చోటుచేసుకున్నట్లు తెలిపారు. సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని ఘటనకు సంబంధించిన వివరాలు సేకరించి, సంబంధిత వ్యక్తులపై ఎఫ్ఐఆర్ నమోదు చేసినట్లు వెల్లడించారు. అయితే ఈ సంఘటనను కొందరు వ్యక్తులు వాస్తవాలకు విరుద్ధంగా

మిగతా 2 లో...




జాతీయ తెలుగు దినపత్రిక

ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

మహబూబ్‌నగర్

నాగర్ కర్నూల్, వనపర్తి జోగులాంబ గద్వాల నారాయణపేట



బుధవారం 17 జూన్ 2026 ◆ పేజీలు : 7





- గ్రామాల సందర్శనలను క్రమం తప్పకుండా నిర్వహించాలి
- శాంతిభద్రతల పరిరక్షణలో జిల్లా పోలీసుల పనితీరుపై ఐజీపీ ప్రశంసలు
- మల్టీ జోన్-2 హైదరాబాద్ ఐజీపీ షానవాజ్ ఖాసీం, ఐపీఎస్

# బాధితులకు తక్షణ న్యాయం అందించాలి

**వనపర్తి, జూన్ 16 (ప్రజాజ్యోతి):** ప్రజలకు న్యాయం అందించడంలో పోలీసు శాఖ కీలక పాత్ర పోషిస్తుందని, పోలీస్ స్టేషన్‌కు వచ్చే ప్రతి ఫిర్యాదుదారునికి పోలీసులు అండగా ఉన్నారనే నమ్మకం కల్పించాలని మల్టీ జోన్-2 హైదరాబాద్ ఐజీపీ షానవాజ్ ఖాసీం, ఐపీఎస్ అన్నారు. ప్రజల సమస్యలను ఓర్పుతో విని, సత్వర పరిష్కార చర్యలు చేపడుతూ మానవీయ దృక్పథంతో వ్యవహరించాలని సూచించారు. మంగళవారం వనపర్తి జిల్లా పోలీసు కార్యాలయాన్ని సందర్శించిన ఐజీపీ షానవాజ్ ఖాసీం, జోగులాంబ జోన్-7 డీఐజీ ఎల్.ఎస్. చౌహాన్‌తో కలిసి జిల్లా పోలీసు పనితీరుపై సమగ్ర సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ సునిత రెడ్డి ఐపీఎస్ ఐజీపీ, డీఐజీలకు స్వాగతం పలికారు. అనంతరం ఐజీపీ సాయుధ పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. సమీక్ష సమావేశంలో యూఐ, గ్రేవ్, ఎస్సీ/ఎస్టీ అట్రాసిటీ, పోక్సో, కాంటెస్టెడ్, అండర్ ఇన్వెస్టిగేషన్ కేసుల పురోగతిని పరిశీలించారు. పెండింగ్ కేసులపై సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. పోక్సో, ఎస్సీ/ఎస్టీ కేసుల్లో 60 రోజుల్లోపు దర్యాప్తు పూర్తి చేసి ఛార్జిషీట్లు దాఖలు చేయాలని ఆదేశించారు. ప్రతి కేసుకు స్పష్టమైన కార్యాచరణ ప్రణాళిక ఉండాలని, రౌడీషీటర్లు,

మిగతా 2 లో...

# ఇష్టపడి చదివి లక్ష్యాన్ని సాధించాలి

- చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించి, విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు పంపిణీ చేసిన కలెక్టర్



**నారాయణపేట ప్రతినిధి జూన్ 16 ప్రజా జ్యోతి** విద్యార్థులు ఇష్టపడి చదివి జీవిత లక్ష్యాన్ని సాధించాలని జిల్లా కలెక్టర్ సీ హెచ్ ప్రియాంక సూచించారు. మంగళవారం జిల్లా కలెక్టర్ నారాయణపేట మండలం లోని జాజాపూర్ జెడ్పీ ఉన్నత పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. నూతన విద్యా సంవత్సరం ప్రారంభంలో ముందుగా జాజాపూర్ పాఠశాలకు వచ్చానని, ఈ పాఠశాల వచ్చే సంవత్సరం పదో తరగతి లో వందశాతం ఉత్తీర్ణత సాధించడమే కాకుండా జిల్లా స్థాయిలో మొదటి స్థానంలో నిలవాలన్నారు. ఈ జిల్లా నుంచి గతంలో బాసర ట్రిపుల్ ఐ టి కి ఎంపిక అయ్యారని ఆమె గుర్తు చేశారు. జాజాపూర్ పాఠశాల నుంచి కూడా ట్రిపుల్ ఐ టి కి ఎంపిక కావాలని ఆకాంక్షించారు. తరగతి గదిలో ఉపాధ్యాయులు చెప్పే పాఠాలను శ్రద్ధగా విని, ఇష్టంతో చదవాలన్నారు. బట్టి పట్టే విధానానికి స్వస్తి పలకాలన్నారు. లెక్కలను సులువుగా ఎలా చేయాలో విద్యార్థులకు ఆమె ప్రాక్టికల్ గా చేసి చూపించారు. విద్యార్థులకు పదో తరగతే పునాది లాంటిది అన్నారు. రాబోయే పదేళ్ల లో మీరు ఎలా ఉండాలో

మిగతా 2 లో...

# హింసకు గురైన మహిళలు, చిన్నారులకు భరోసా కేంద్రం అండగా ఉండాలి

- జిల్లా కలెక్టర్ సీహెచ్ ప్రియాంక
- భరోసా కేంద్రాన్ని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



**నారాయణపేట ప్రతినిధి జూన్ 16 (ప్రజాజ్యోతి)** నారాయణపేట జిల్లా కేంద్రంలోని గాయత్రి నగర్‌లో ఉన్న భరోసా కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ సీహెచ్ ప్రియాంక మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కేంద్రంలోని రికార్డులు, కేసుల నిర్వహణ విధానం, బాధితులకు అందిస్తున్న సేవలు, కౌన్సిలింగ్ ప్రక్రియ, న్యాయ సహాయం, వైద్య సేవల సమన్వయం తదితర అంశాలను క్షుణ్ణంగా పరిశీలించారు. భరోసా కేంద్రం ఇన్‌చార్జి ఎస్ఐ శిరీష, కౌన్సిలర్ అండ్ కోఆర్డినేటర్ ప్రమీల కలెక్టర్‌కు

మిగతా 2 లో...

# ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ పారదర్శకంగా నిర్వహించాలి : కలెక్టర్ ఖుష్బూ గుప్తా

**మహబూబ్‌నగర్, జూన్ 16 (ప్రజా జ్యోతి బ్యూరో)** జిల్లాలో చేపట్టనున్న ప్రత్యేక ఓటర్ల జాబితా సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమాన్ని ఎలాంటి లోపాలు, వివాదాలకు తావులేకుండా పారదర్శకంగా, నిష్పాక్షికంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో బూత్ లెవల్ సూపర్వైజర్లు, అసెంబ్లీ నియోజకవర్గ స్థాయి మాస్టర్ ట్రైనర్లు, అసిస్టెంట్ ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారులు, ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారులకు



నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ స్వేచ్ఛాయుత, నిష్పాక్షిక ఎన్నికల నిర్వహణకు తప్పులు లేని ఓటర్ల జాబితా అత్యంత కీలకమని అన్నారు. నకిలీ ఓటర్లు, మరణించిన

మిగతా 2 లో...

## ఇష్టపడి చదివి లక్ష్యాన్ని సాధించాలి







(మొదటి పేజీ తరువాయి...)

నోట్ బుక్ లో రాసుకుని, రోజూ దానిని చూస్తూ, అందుకు తగిన ప్రణాళిక ప్రకారం సాధన చేయాలని సలహా ఇచ్చారు. పదో తరగతిలో అబ్బాయిల కంటే అమ్మాయిలే ఎక్కువగా ఉండటం సంతోషంగా ఉందన్నారు. అమ్మాయిలకు ఆర్థిక స్వాతంత్రం కావాలన్నారు. వచ్చే సంవత్సరం పదో తరగతి ఫలితాల్లో టాపర్ గా నిలిచిన వారికి తన తరపున ప్రత్యేక బహుమతి ఇస్తానని కలెక్టర్ ప్రకటించారు. వచ్చే సంవత్సరం టాపర్ ను తప్పని సరిగా తన వద్దకు తీసుకు రావాలని హెచ్ ఎం కు సూచించారు. విద్యార్థులకు పాఠ్య, రాత పుస్తకాలను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పాఠశాల ప్రయోగ శాల, గ్రంథాలయాన్ని కలెక్టర్ పరిశీలించారు.

### ♦ చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించిన కలెక్టర్

జాజాపూర్ అంగన్ వాడిలో పూర్వ ప్రాథమిక విద్యను పూర్తి చేసుకుని స్థానిక ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలలో చేరిన (అంగన్ వాడీ)చిన్నారులకు జిల్లా కలెక్టర్ సీ హెచ్ ప్రియాంక అక్షరాభ్యాసం చేయించారు. అంతకు ముందు సరస్వతీ మాత చిత్రపటానికి ఆమె ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యా శాఖ అధికారి గోవింద రాజు, మండల విద్యా శాఖ అధికారి బాలాజీ, ఆయా పాఠశాలల హెచ్ ఎం లు, ఉపాధ్యాయులు, అంగన్ వాడీ టీచర్లు పాల్గొన్నారు.

## అసత్య ప్రచారాలను నమ్మవద్దు

(మొదటి పేజీ తరువాయి...)

మతపరమైన ఘర్షణగా చిత్రీకరిస్తూ సామాజిక మాధ్యమాల్లో అసత్య ప్రచారాలు నిర్వహిస్తున్నట్లు పోలీసుల దృష్టికి వచ్చిందన్నారు. ఈ ఘటన పూర్తిగా రోడ్డు ప్రమాదం అనంతరం జరిగిన వ్యక్తిగత వివాదానికి సంబంధించినదేనని, దీనికి ఎలాంటి మత, సామాజిక లేదా వర్గపరమైన కోణం లేదని ఎస్పీ స్పష్టం చేశారు. నిర్ధారణ కాని సమాచారాన్ని, వాస్తవాలకు విరుద్ధమైన సందేశాలను సోషల్ మీడియా వేదికల ద్వారా ప్రచారం చేస్తూ ప్రజల్లో భయాందోళనలు, అపోహలు సృష్టించేందుకు కొందరు ప్రయత్నిస్తున్నారని తెలిపారు. ఇటువంటి తప్పుడు ప్రచారాలు శాంతిభద్రతలకు విఘాతం కలిగించే అవకాశం ఉన్నందున జిల్లా పోలీసు శాఖ వాటిని అత్యంత తీవ్రంగా పరిగణిస్తోందని పేర్కొన్నారు. ప్రజలు ఎటువంటి వదంతులను నమ్మవద్దని, అధికారిక సమాచారం కోసం పోలీసు శాఖ విడుదల చేసే ప్రకటనలను మాత్రమే విశ్వసించాలని సూచించారు. సోషల్ మీడియాలో తప్పుడు, రెచ్చగొట్టే లేదా ప్రజలను తప్పుదోవ పట్టించే పోస్టులు, వీడియోలు, సందేశాలను ప్రచారం చేసే వ్యక్తులను గుర్తించి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజలు బాధ్యతాయుతంగా వ్యవహరించి సామాజిక సామరస్యాన్ని కాపాడాలని, అనుమానాస్పద పోస్టులు లేదా వదంతులు గమనించిన వెంటనే సమీప పోలీస్ స్టేషన్ లేదా డయల్-112కు సమాచారం అందించాలని జిల్లా ఎస్పీ కోరారు.

# ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ పారదర్శకంగా నిర్వహించాలి

(మొదటి పేజీ తరువాయి...)

వ్యక్తుల పేర్లను తొలగించి ఓటర్ల జాబితాను సరిచేసేందుకు భారత ఎన్నికల సంఘం ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమాన్ని నిర్వహిస్తోందని తెలిపారు. ప్రతి పౌరుని ఓటు హక్కును పరిరక్షించడంలో ఈ ప్రక్రియ కీలకమని పేర్కొన్నారు. ఎస్ఐఆర్ ప్రక్రియను పారదర్శకంగా నిర్వహిస్తూ ఓటర్ల ధృవీకరణ, మ్యాపింగ్ కార్యక్రమాలను జాగ్రత్తగా చేపట్టాలని సూచించారు. ఓటర్ల జాబితాలో తప్పు నమోదులు, అనవసర తొలగింపులు జరగకుండా అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆదేశించారు. బూత్ లెవల్ అధికారులు (బీఎల్ఓలు) క్షేత్రస్థాయికి వెళ్లి ఓటర్లతో ప్రత్యక్షంగా మాట్లాడి వివరాలు ధృవీకరించిన తర్వాతే మార్పులు చేయాలని సూచించారు. జిల్లా స్థాయిలో ఈఆర్ఓలు, నియోజకవర్గ స్థాయిలో ఏఈఆర్ఓలు, ఈపిక్ డిప్యూటీ తహసీల్దార్లు బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని తెలిపారు.



శిక్షణలో అందించిన మార్గదర్శకాలను పూర్తిగా అవగాహన చేసుకుని మండల స్థాయిలో బీఎల్ఓలకు సమగ్రంగా వివరించాలని ఆదేశించారు. ఎన్నికల విధులు సాధారణ ప్రభుత్వ పనులు కాదని, అత్యంత ప్రాధాన్యమైన బాధ్యతగా పరిగణించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఎస్ఐఆర్ విధుల్లో నిర్లక్ష్యం ప్రదర్శించిన అధికారులపై క్రిమినల్ చర్యలు తీసుకునే అవకాశం ఉందని హెచ్చరించారు. బీఎల్ఓలు, బూత్ లెవల్ ఏజెంట్లు (బీఎల్ఏలు) కలిసి ప్రతి ఇంటిని సందర్శించి ఓటర్ల వివరాలను ధృవీకరించాలని సూచించారు. అర్హులైన ప్రతి ఓటరు తమ గుర్తింపు పత్రాలను సమర్పించి ధృవీకరణ ప్రక్రియలో సహకరించాలని కోరారు. పూర్తి పరిశీలన అనంతరం మరణించిన వారు, ఇతర ప్రాంతాలకు మారిన వారు, ద్వంద్వ నమోదులు కలిగిన వారి పేర్లను తొలగించి, కొత్తగా అర్హత సాధించిన ఓటర్ల పేర్లను జాబితాలో చేర్చనున్నట్లు వివరించారు. ఎస్ఐఆర్ షెడ్యూల్ : జూన్ 15 నుంచి 24 వరకు – శిక్షణ, సన్నాహకాలు, ముద్రణ పనులు, జూన్ 25 నుంచి జూలై 24 వరకు – బీఎల్ఓల ఇంటింటి సర్వే, జూలై 24 నాటికి – పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణ పూర్తి, జూలై 31 – ముసాయిదా ఓటర్ల జాబితా ప్రచురణ, జూలై 31 నుంచి ఆగస్టు 13 వరకు – క్లెయిమ్‌లు, అభ్యంతరాల స్వీకరణ సెప్టెంబర్ 28 వరకు – అభ్యంతరాల పరిష్కార ప్రక్రియ, అక్టోబర్ 1 – తుది ఓటర్ల జాబితా విడుదల, ఎస్ఐఆర్ కార్యక్రమంపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు జూన్ 17న జిల్లా స్థాయిలో, జూన్ 18న అసెంబ్లీ నియోజకవర్గ స్థాయిలో 2కే రన్ నిర్వహించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్, రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.ఎల్.బి. హరిప్రియా, జిల్లా స్థాయి మాస్టర్ ట్రైనర్లు తదితరులు పాల్గొన్నారు.

## హింసకు గురైన మహిళలు, చిన్నారులకు భరోసా కేంద్రం అండగా ఉండాలి

(మొదటి పేజీ తరువాయి...)

భరోసా కేంద్రం కార్యకలాపాలపై వివరాలు అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఈ సంవత్సరం ఇప్పటివరకు జిల్లాలో 37 పోక్సో కేసులు, 4 అత్యాచార కేసులు నమోదు అయ్యావని వాటికి సంబంధించి బాధితులకు అవసరమైన కౌన్సిలింగ్, న్యాయపరమైన సహాయం అందించడంతో పాటు ప్రభుత్వం ద్వారా అందించే పరిహారం కోసం సంబంధిత అధికారులకు ప్రతిపాదనలు పంపినట్లు తెలిపారు. పోలీస్ స్టేషన్లలో నమోదయ్యే పోక్సో, అత్యాచార కేసుల బాధితుల స్టేట్‌మెంట్లను భరోసా కేంద్రంలో సురక్షిత వాతావరణంలో నమోదు చేస్తున్నామని, అలాగే షీ టీమ్స్‌తో కలిసి మహిళలపై జరుగుతున్న నేరాల నివారణకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని వివరించారు. రికార్డులను పరిశీలించిన అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... మహిళలు మరియు చిన్నారులకు మరింత మెరుగైన సేవలు అందించే దిశగా చర్యలు తీసుకోవాలని సూచించారు. ముఖ్యంగా లైంగిక దాడులు, గృహహింస, వేధింపులకు గురైన మహిళలకు అవసరమైన వైద్య సేవలు తక్షణమే అందేలా ప్రత్యేక వైద్యుల సహకారాన్ని భరోసా కేంద్రానికి అందుబాటులో ఉంచాలని అధికారులను ఆదేశించారు. జిల్లా పరిధిలో కుటుంబంలో, కార్యాలయంలో, విద్యాసంస్థల్లో లేదా ఇతర సామాజిక వేదికలలో హింస, వివక్ష, లైంగిక వేధింపులు, మానసిక లేదా శారీరక ఇబ్బందులకు గురైన మహిళలకు భరోసా కేంద్రం ద్వారా సమగ్ర సహాయ సేవలు అందించాలని కలెక్టర్ తెలిపారు. భరోసా కేంద్రంలో 24 గంటల పాటు మహిళా పోలీసులు అందుబాటులో ఉంటూ బాధిత మహిళలు,



చిన్నారులకు భద్రతా భావన కల్పిస్తున్నారని తెలిపారు. అత్యాచారాలు, లైంగిక వేధింపులు, గృహహింస వంటి ఘటనలకు గురైన మహిళలు, చిన్నారులకు సరైన సమయంలో రక్షణ, వైద్య మరియు న్యాయ సహాయం అందించి నిందితులకు చట్టపరంగా శిక్ష పడేలా చర్యలు తీసుకావాలని తెలిపారు. బాధితుల్లో ఆత్మ విశ్వాసాన్ని పెంపొందించి, వారు తిరిగి సాధారణ జీవితంలోకి వచ్చేలా భరోసా కేంద్రం ద్వారా అన్ని విధాలా సహకారం అందించాలని వెల్లడించారు. బాధిత మహిళలకు కంపోజిషన్ ప్రభుత్వ సహాయం అందించాలని సూచించారు. హింస లేదా వేధింపులకు గురైన మహిళలు, చిన్నారులు ఎలాంటి భయాందోళనలకు గురికాకుండా ధైర్యంగా భరోసా కేంద్రాన్ని సంప్రదించాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ఈ తనిఖీలో టౌన్ ఎస్ ఐ వెంకటేశ్వర్లు, రూరల్ ఎస్ఐ సతీష్ రెడ్డి, ఇన్‌చార్జి ఎస్ఐ శిరీష, కౌన్సిలర్ అండ్ కోఆర్డినేటర్ ప్రమీల, సపోర్ట్ పర్సన్ అశ్విని, నాగలక్ష్మి , రిసెప్షనిస్ట్ రాధిక, ఏఎన్ఎం శారద, తదితరులు పాల్గొన్నారు.

## బాధితులకు తక్షణ న్యాయం అందించాలి

(మొదటి పేజీ తరువాయి...)

కేడీలు, అనుమానితుల కదలికలపై నిరంతర నిఘా కొనసాగించాలని సూచించారు. విజిబుల్ పోలీసింగ్‌లో భాగంగా ఉదయం, సాయంత్రం వాహన తనిఖీలు నిర్వహించడంతో పాటు రాత్రి గస్తీని మరింత పటిష్టం చేయాలని పేర్కొన్నారు. లాడ్జీలు, పాత నేరస్తులపై ప్రత్యేక తనిఖీలు చేపట్టాలని ఆదేశించారు. పోలీసు అధికారులు, వీఆర్వోలు, బీట్ అధికారులు క్రమం తప్పకుండా గ్రామాలను సందర్శిస్తూ అక్కడి పరిస్థితులను తెలుసుకోవాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో అసాంఘిక కార్యకలాపాలకు తావులేకుండా చర్యలు తీసుకోవాలని చెప్పారు. పోలీస్ స్టేషన్ రికార్డులను నిరంతరం నవీకరిస్తూ ప్రతి కేసు వివరాలను సీసీటీఎన్ఎస్‌లో సకాలంలో నమోదు చేయాలని, ఎలాంటి పెండెన్సీ లేకుండా చూడాలని ఆదేశించారు. రికార్డుల నిర్వహణలో 5ఎస్ విధానాన్ని అమలు చేయాలని సూచించారు. డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించి రోడ్డు ప్రమాదాలను తగ్గించాలని, రాత్రి గస్తీల ద్వారా ఆర్థిక నేరాల నియంత్రణకు ప్రత్యేక దృష్టి సారించాలని పేర్కొన్నారు. జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణకు ఎస్పీ సునిత రెడ్డి చేపడుతున్న చర్యలపై ఐజీపీ సంతృప్తి వ్యక్తం చేస్తూ జిల్లా పోలీసుల పనితీరును అభినందించారు. అనంతరం వనపర్తి డీఎస్పీ కార్యాలయాన్ని సందర్శించిన ఐజీపీకి డీఎస్పీ గిరిబాబు స్వాగతం పలికారు. కార్యాలయ ఆవరణలో మొక్కలు నాటిన ఐజీపీ, గతంలో వనపర్తి ఏఎస్పీగా పనిచేసిన రోజుల జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు.





# దివ్యాంగుల ఆత్మీయ సమ్మేళనం

- **తెలంగాణ రాష్ట్ర దివ్యాంగుల కార్పొరేషన్ చైర్మన్ ముత్తినేని వీరయ్య**

**కొల్లాపూర్ జూన్ 16 ప్రజా జ్యోతి** ఎన్ టి ఆర్ డి ఇండియా దివ్యాంగుల హక్కుల జాతీయ వేదిక కొల్లాపూర్ నియోజక వర్గం మహబూబ్ ఫంక్షన్ హాల్ ఆవరణలో దివ్యాంగుల ఆత్మీయ సమ్మేళనం. సభా వేదికపై నుండి మన రాష్ట్రంలో దివ్యాంగుల స్థితి గతుల జీవన ఉపాధి గురించి మాట్లాడుతున్న తెలంగాణ రాష్ట్ర దివ్యాంగుల కార్పొరేషన్ చైర్మన్ ముత్తినేని వీరయ్య.అవయవాలకు వికలాంగత్వం కానీ ఆలోచనలు పట్టుదల ఉండే మనిషికి వికలాంగత్వం కాదని అన్నీ ఉన్న మనిషి సాధించలేని విజయాలను వికలాంగు రూపంలో ఉన్న వికలాంగురాలు ఎవరెస్టు శిఖరం ఎక్కి యావత్ భారత దేశ వికలాంగత్వంనీకి వెలుగు చూపిన వికలాంగత్వం.వికలాంగులలో సకలాంగుడై వికలాంగుల సమస్యలు అన్నిటిని చైర్మన్ గారి ముందట ఒక ఇస్తరాకుల అన్నం వడ్డించినట్ల చైర్మన్ గారి దృష్టిలో ఉన్నాయి అని వివరించారు. రెండేళ్లలో కచ్చితంగా వికలాంగుల తరపున మొట్టమొదటగా ఎమ్మెల్సీ. వికలాంగులు ప్రభుత్వములో మినిస్టర్. కావాలని మా వికలాంగులు తరుపున ప్రభుత్వాన్ని కోరుకుంటున్నాం. కొల్లాపూర్ మున్సిపల్ లో రంగులకు భవనాలు ఏర్పాటు చేయాలి మీటింగ్ భవనాలు కూడా ఏర్పాటు చేయాలి హౌసింగ్ ఇండ్లు కూడా ఇవ్వాలని వేదికపై నుండి మాట్లాడారు వీల్ చేరుకో లేకపోతే ఒక బ్లైండ్ పో నువ్వు త్యాగం చేసి మీరు కచ్చితంగా ముందు వరుసలో ఎమ్మెల్సీగా. మాజీ మంత్రి జైపాల్ రెడ్డి లాంటి మినిస్టర్నినీలో చూడాలనుకోవట్లేదు వికలాంగుల తరపున వికలాంగుల కోసం ఎన్నుకోబడేటటు వంటి వికలాంగుల మినిస్టర్గా మిమ్మల్ని చూడాలనుకుంటున్నాం ఇటువంటి. ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి మీరు అసెంబ్లీలో వివరించాలి. మమ్ములను ముందు వరుసలో టీవీలో ముందు కూర్చొని చప్పట్లు కొట్టాలి. ప్రజాపాలన కాబట్టి ఎటువంటి దిశగా మా రాష్ట్ర నాయకులు ముతినేని వీరన్నను ఆలోచించాలని ఒక వికలాంగుడి బాధ వివరించారు, వికలాంగుని ఆత్మగౌరవంతో చెబుతున్నటువంటి విషయం. కాబట్టి అన్నగారు దీన్ని దృష్టిలో ఉంచుకొని అన్న నువ్వు అసెంబ్లీ కి దివ్యాంగుల తరపున ప్రసంగించాల్సిందిగా వేడుకుంటున్నాం. చట్టసభలో గట్టిగా రాహుల్ గాంధీ దాకా వికలాంగుల ఆవేదన వినిపించాలి. అదేవిధంగా ఆనాటి పిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డినీ ఒప్పించి దివ్యాంగులకు చర్చ పైన పది పదిహేను రోజులపాటు దివ్యాంగుల దానిమీద తీవ్రమైన చర్చ చేస్తే 6.000 కి పెంచుతాము అనే మాట హామీ తీసుకోవడం జరిగింది. మన దగ్గర గ్రామ కమిటీలు పెట్టి గ్రామసభల్లో ఎవరైతే దొంగగా పెన్షన్ పొందుతున్నారో, వాటిని వేరే ప్రక్రియ మనకి మొదలైంది ఈ ప్రక్రియ పూర్తయిన తర్వాత కచ్చితంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నాలుగువేల నుంచి పెన్షన్ ని ఆరువేలకి పెంచబోతా ఉంది. ఈ దేశంలో వికలాంగుల పెన్షన్ ప్రవేశ పెట్టింది కాంగ్రెస్ పార్టీని అని వేదిక పైన దివ్యాంగుల రాష్ట్ర చైర్మన్ మాట్లాడారు, పెన్షన్ పెంచుకుంటూ కూడా కాంగ్రెస్ పార్టీని 2018. 19 ఎన్నికల్లో కూడా 1500 ఉన్న పెన్షన్ ని 3000 పెన్షన్ న. కాంగ్రెస్ పార్టీని వికలాంగులకు ఎంతో కార్డు ద్వారా 35 కేజీల బియ్యం ఇచ్చింది కాంగ్రెస్ పార్టీని వికలాంగులకి ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చింది కాంగ్రెస్ పార్టీని ఇచ్చింది. వికలాంగులకి ఉద్యోగంలో రిజర్వేషన్ ఇచ్చింది కాంగ్రెస్ పార్టీ.

ఈ రాష్ట్రంలో వికలాంగులు అని కాలనీలో పరిచింది ఒక కాంగ్రెస్ పార్టీ మాత్రమే అని వివరించారు. ఆనాడు రాజశేఖర రెడ్డి ఒకేసారి మూడు పి ఆర్ సి లు ఇస్తే మల్ల ఈనాడు రేవంత్ రెడ్డి కూడా వికలాంగుల కార్పొరేషన్ ఉద్యోగులకి మల్ల మూడు పి ఆర్ సి ఇచ్చారు. వికలాంగులకు స్కూటీలు ఇవ్వాలి అని ఆలోచన చేసిన గొప్ప వ్యక్తులు గాంధీల కుటుంబం రాజీవ్ గాంధీ పుట్టినరో సందర్భంగా రాజీవ్ గాంధీ ఫౌండేషన్ నుంచి సోనియా గాంధీ రాహుల్ గాంధీ



ప్రియాంక గాంధీ వచ్చినది అన్న మాట నిజం కాద అని వేదిక పైన నుండి మాట్లాడారు, వందలాది మేలా తీసుకుంటిలో గత 20 25 సంవత్సరాల్లో పంచిన విషయం కూడా మనం గుర్తు చేసుకోవాలా. వికలాంగులకి పరికరాలు కేంద్రం ఇస్తుంది కాంగ్రెస్ ప్రభుత్వం. ముగ్గురికి మాత్రమే ఇస్తుంది మనము ఐదు నుంచి ఆరు లక్షల మందికి పెన్షన్ ఇస్తుంటే అందులో మూడు శాతం మాత్రమే 300 రూపాయలు కేంద్రం ఇస్తుంది, ఆనాటి యూపీఏ గవర్నమెంట్ తెచ్చిన పెన్షన్ స్కీమ్ అది మోడీ ప్రధాని అయిన తర్వాత ఒక్క రూపాయి కూడా పెన్షన్ పెరగాలి, మరి రాష్ట్రంలో మన అధికారంలోకి వచ్చిన తర్వాత రేవంత్ రెడ్డి తొలి సంతకాలని వికలాంగుల సోదరి ప్రజలకి ఉద్యోగం ఇవ్వడానికి సంతకం చేశారు. అల్లూరి లక్ష్మణ్ కుమార్ కూడా మొదటి సంతకాన్ని వకలాంగుల గురుకులపై చేశారు, వికలాంగ ఉద్యోగులు ఉద్యోగం చేసే చోటనే ప్రమోషన్ పొందేలా 70% పైనున్న వెహికల్ ఉన్న వికలాంగులు ట్రాన్స్ఫర్ లేకుండా ఉండేలా తీవ్ర వైకల్యం ఉన్న తల్లిదండ్రులకు కూడా ఈ జీవని వర్తింపజేసిన ఘన చరిత్ర ఈ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి గారిది. నాకు ఆపరేషన్ చేసి ఉంటే నేను నడిచేటప్పుడు ఇంత ఉంగుతూ నడిచే వానిని కాదు నాలో ఇక్కడున్నది విక్రములందరికి కూడా ఆరు సంవత్సరాల లోపు ఆపరేషన్ చేసి ఉంటే చాలామంది ఆ విషయాన్ని గుర్తు చేసినప్పుడు మన ముఖ్యమంత్రి గారు రేవంత్ రెడ్డి , 75 శాతం పైన ఉండాలా అలాంటి బ్యాటరీ వీల్ చైర్ రావాలంటే 89% వైకల్యం ఉండాలా? కానీ ఇవాళ మన రాష్ట్ర ప్రభుత్వంలో రేవంతన్న ఆధ్వర్యంలో డిగ్రీ చదువుతూ ఉండాలో బీసీ చదువుతూ ఉండాల చదువు పూర్తి అయితే ఇవ్వరు. మన ప్రభుత్వంలో రేవంతన్న కాలములో అల్లూరి లక్ష్మణ్ కుమార్ కూడా టెన్త్ చదివి చదువు బందు చేసి వ్యాపారం చేసుకునే ఏందిరా మా ఇండ్లలో రాష్ట్ర వ్యాప్తంగా మొదటి విడతలో నాలుగు వేల మంది వికలాంగులు వాటి అధికారంలో ఉన్నప్పుడు కెసిఆర్ ముఖ్యమంత్రి ఉన్నప్పుడు వికలాంగుల మీద దాడులు జరిగినాయి వికలాంగుల చేసిగ్రు సాక్షాత్తు ఆ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు మధుసూచారి, ఒక వికలంగా సోదరీమత రేషన్ షాప్ డీలర్లకు నడుపు కుంటూ ఉంది. నాయకుడు బిఆర్ఎస్ నాయకుడు దాడి చేశాడు. బి ఆర్ ఎస్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి కనీసం వికలాంగున్ని పరామర్శ చేయలేదు. ప్రపంచ మా ప్రభుత్వంలో ఆరోజున.వికలాంగుల దినోత్సవం సాక్షిగా దాడి చేశాడు. వనపర్తి ప్రజా ఆశీర్వాద సభలో కుంటోళ్లు గుడ్డోళ్లు అని సభలో కించపరిచారు,అధికారం కూవండుతా. బి ఆర్ఎస్ పార్టీ వికలాంగుల మీద దాడి చేసిన చేసినారు. మనం ఒక పార్టీ నడపాలనుకుంటే మొదట నీ పార్టీలో వికలాంగులని గౌరవించే సంస్కృతి పెంచుకో. ఆనాడు రక్షణగా ఉంది కాంగ్రెస్ పార్టీ వికలాంగులను భాగమే నేను ఈరోజ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి లక్ష్మణ్ కుమార్ పార్టీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ వచ్చి వికలాంగుల సంక్షేమానికి పెద్ద పీఠ ఏస్తున్నారో. బీసీ కార్పొరేషన్ లో బీసీ వికలాంగులకు మైనారిటీ కార్పొరేషన్ లో మైనారిటీ వికలాంగులకి ఐదు శాతం రిజర్వేషన్ ఇచ్చిన ఘన చరిత్ర రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి గారిది అని వివరించారు. డిప్యూటీ సీఎం కుమార్ ఆర్థిక సాయం రాజు ఇవవికాసం ద్వారా వికలాంగులకు అందబోతాఉంది ఇంత మంచి ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం. కుమార్ రెడ్డి గారిని కలిసిన విషయం కార్డు ముప్పై ఐదు కేజీల బియ్యం కార్డు ఆనాడు





యూపీఏ గవర్నమెంట్ లో సోనియమ్మ ఆహార భద్రత ఉండాలి వికలాంగులకు అవకాశం ఉండాలి అని 35 కేజీల బియ్యం కార్డు తెచ్చింది సార్ ఒక్క కార్డు కూడా ఇవ్వకుండా, సంవత్సరాల కాలంలో కార్పొరేషన్ చరిత్ర గ్రీవెన్స్ కార్యక్రమమే పెట్టలేదు మీరు తర గ్రీవెన్స. మరి హెడ్ ఆఫీస్ కి రావాలంటే ఇబ్బంది అయితే గ్రామీణ ప్రాంతాల నుంచి మండలాల నుంచి జిల్లాల నుంచి వికలాంగులు రాలేరు ఆ మాట వికలాంగుల సంఘాలు అడిగినప్పుడు దగ్గరకు వస్తాన అన్ని సమస్యలు తీసుకుంటా ఉన్నారు, అన్ని సమస్యలు పరిష్కారం చేయడానికి ప్రయత్నాలు చేస్తా ఉన్నాను, ఉమ్మడి బాబు నగర్ జిల్లాలో ఏడు సార్లు తిరిగాను మరి ఇంతకన్నా మంచి ప్రభుత్వాన్ని మనం ఎక్కడ తీసుకోగలుగుతాం సమస్యలు ఏమైనాట్లే సమస్యలు ఉన్నాయి ఇవాళే ఉన్నాయా ఇవాళ్లే వచ్చాయా సమస్యలు గత 15లలో కేసీఆర్ వల్ల ఆ సమస్యలు తేలేకపోయిన ఒక్కొక్కటిగా పరిష్కారం చేసుకుంటూ వస్తా ఉన్న. వందరోజుల వికలాంగుల సమస్యలను పరిష్కారం చేస్తారు మీ అందరికీ తెలుసు వాట్సాప్ లో చూస్తున్నారు మీ అందరి సమస్యలు కూడా పరిష్కారం. చాలా గ్రేట్ కదా అది కొల్లాపూర్ మున్సిపాలిటీలో మున్సిపల్ పరిధిలో ఉన్న షాపుల్లో ఐదు శాతం వికలాంగులకు కేటాయించాలని ఆలోచన చేసిన జూపల్లి కృష్ణారావు గారికి మున్సిపల్ చైర్మన్ గారికి సమస్త వికలాంగుల తరపున ధన్యవాదాలు, కమ్యూనిటీ హాల్ను కూడా ఏర్పాటు చేస్తామని వారు ప్రకటించడం. నిజంగా చాలా గొప్ప విషయం అది, మెగా రెడ్డి ఎమ్మెల్యే గారు 1.000 వికలాంగుల కేటాయించారు, వికలాంగుల కార్పొరేషన్ 45 సంవత్సరాలు గడిచాయి 45 సంవత్సరాలు లెక్క కట 220 స్కూటీలు రాలేదు రేవంతన్న ముఖ్యమంత్రిగా వికలాంగుల పెద్దన్నయ్య వికలాంగుల రక్షకుడిగా మరో పెద్దగా అడ్డూర్ లక్ష్మణ్ కుమార్ గారి ఆధ్వర్యంలో నేను చైర్మెన. ఏ రోజంతా బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్పొరేషన. మనము వీళ్ళందరూ కూడా వింటారు ఆ సమస్యలను నా దృష్టికి తెస్తారుబాధ్య . ఒక కట్ట కట్టి అప్లికేషన్ నాకు ఇవ్వండి ఒకేసారి అందరు ఇవ్వండ తక్కువ పర్సంటేజ్ పడి నిజంగా ఒకటి తయారు చేసి ఇవ్వండి. కార్యక్రమంలో. కొల్లాపూర్ మున్సిపల్ వైస్ చైర్మన్ రహీం పా. మాజీ ఉమ్మడి పాలమూరు వికలాంగుల జిల్లా అధ్యక్షులు సంగినేనిపల్లి మీసాల మోహన్. ఉమ్మడి పాలమూరు జిల్లా వికలాంగుల అధ్యక్షులు రాజశేఖర్. కొల్లాపూర్ తాలూకా వికలాంగుల అధ్యక్షులు బండి ఆశన్న. ఉపాధ్యక్షులు వెంకటయ్య. కోశాధికారి చిలకల రామకృష్ణారెడ్డి. కొల్లాపూర్ వికలాంగుల మాజీ అధ్యక్షులు చిలుకల వెంకటస్వామి గౌడ్. గౌరవాధ్యక్షులు మన్య మౌని కృష్ణయ్య. శిరీష మంగమ్మ మాధవి నారాయణమ్మ నరేష్ వికలాంగులు తదితరులు పాల్గొన్నారు.



## జిల్లా ఎస్పీని మర్యాదపూర్వకంగా కలిసిన నూతన ఎం వి ఐ ఎస్.కే. మున్నీ



**నారాయణపేట ప్రతినిధి జూన్ 16 (ప్రజా జ్యోతి)**నారాయణపేట జిల్లాకు నూతనంగా నియమితులైన మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ ( ఎం వి ఐ ) ఎస్.కే. మున్నీ మంగళవారం జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఐపీఎస్ మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఐపీఎస్ నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఎం.వి.ఐ ఎస్.కే. మున్నీకి అభినందనలు తెలియజేశారు. జిల్లాలో రోడ్డు భద్రత, ట్రాఫిక్ నియంత్రణ, ప్రమాదాల నివారణ, ప్రజల్లో రవాణా నిబంధనలపై అవగాహన కల్పించడం వంటి అంశాల్లో రవాణా శాఖ, పోలీసు శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.జిల్లాలో రోడ్డు ప్రమాదాలను తగ్గించేందుకు అవసరమైన చర్యలను అన్ని శాఖలు సమిష్టిగా చేపట్టాలని, ప్రజల ప్రాణ రక్షణే ప్రధాన లక్ష్యంగా పనిచేయాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఏఎం బి ఐ సాయి తేజ రెడ్డి, (ఆర్టీవో )మెంబర్ పోషల్ రాజేష్ పాల్గొన్నారు.

## అంగన్వాడి కేంద్రాలకు ఫ్రీ ప్రైమరీ స్కూల్లో అనుసంధానం చేయాలి



**వీపనగండ్ల ప్రజా జ్యోతి రిపోర్టర్.** ఫ్రీ ప్రైమరీ స్కూళ్లను అంగన్వాడి కేం ద్రాలకు అనుసంధానం చేయాలని కోరుతూ మండల పరిధిలోని తూ ముకుంట గ్రామంలో అంగన్వాడి సంఘం ఆధ్వర్యంలో వినూత్న నిరసన కార్యక్రమం చేపట్టారు. గ్రామంలోని గాంధీ విగ్రహానికి వినతి పత్రా న్ని సమర్పించి తమ డిమాండ్లను ప్ర భుత్వం దృష్టికి తీసుకెళ్లాలని కోరా రు. ఈ సందర్భంగా మండల అంగన్వాడి సంఘం అధ్యక్షురాలు హెచ్ సుగుణ బాయ్ మాట్లాడుతూ చిన్నారుల సమగ్ర అభివృద్ధి నాణ్యమైన ప్రాథమిక విద్య అందించాలంటే ఫ్రీ ప్రైమరీ స్కూల్ లను అంగన్వాడి కేంద్రాలకు అనుసంధానం చేయడం అత్యంత అవసరమని తెలిపారు. అంగన్వాడి వ్యవస్థను బలోపేతం చేస్తూ చిన్నారుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం తక్షణమే నిర్ణయం తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు పారిజాత, మాధవి, పలుస లక్ష్మి, రాధాకృష్ణమ్మ, మహేశ్వరి, ఆయాలు కృష్ణవేణి, తదితరులు పాల్గొని తమ సంఘీభావాన్ని ప్రకటించారు. ప్రభుత్వం అంగన్వాడి సిబ్బంది సమస్యలను పరిష్కరించి తమ న్యాయమైన డిమాండ్లను అమలు చేయాలని వారు ప్రభుత్వాన్ని కోరారు.

## సింథటిక్ అథ్లెటిక్స్ ట్రాక్ ఏర్పాటు చేయాలి

- **మాస్టర్ అథ్లెటిక్స్ అసోసియేషన్ కార్యదర్శి ఎడమ శ్రీను యాదవ్**



**నాగర్ కర్నూల్ జూన్ 16 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** అచ్చంపేట పట్టణంలో అధునాతన సింథటిక్ అథ్లెటిక్స్ ట్రాక్ ఏర్పాటు చేయాలని నాగర్ కర్నూల్ జిల్లా మాస్టర్ అథ్లెటిక్స్ అసోసియేషన్ కార్యదర్శి ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. నల్లమల అంటేనే క్రీడాకారులకు పుట్టినిల్లు అని,ఈ ప్రాంతం నుండి ఎంతో మంది జాతీయ,అంతర్జాతీయ స్థాయిలో రాణించారని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు.అధునాతన స్టేడియం,మౌలిక వసతులు లేక నల్లమల క్రీడాకారులు వెనుకబడి పోతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.అచ్చంపేట పట్టణంలోని స్థానిక ఎన్టీఆర్ మినీ స్టేడియంలో అధునాతన వసతులతో సింథటిక్ అథ్లెటిక్స్ ట్రాక్ ఏర్పాటు చేసి క్రీడాకారుల అభివృద్ధికి సహకరించాలని కోరారు.నాగర్ కర్నూల్ నూతన జిల్లాగా ఏర్పడి ఏండ్లు గడుస్తున్న నేటి వరకు క్రీడాకారులకు కనీసం క్రీడా మైదానం ఏర్పాటు చేయకపోవడం ఏంటని ప్రశ్నించారు. సింథటిక్ ట్రాక్ పై సాధన చేయడం కొరకు క్రీడాకారులు వేరే జిల్లాలకు వెళ్లాల్సిన పరిస్థితి నెలకొందని అన్నారు.ఇప్పటికైనా సంబంధిత అధికారులు,స్థానిక నాయకులు తక్షణమే ఈ విషయంపై స్పందించి అధునాతన సింథటిక్ అథ్లెటిక్స్ ట్రాక్ ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

# గ్రామ దేవతలు ప్రజలకు రక్షణ కవచాలు

- జమ్ములమ్మ ఆలయ అభివృద్ధికి కృషి చేస్తా: మాజీ ఎమ్మెల్యే నిరంజన్ రెడ్డి



**వనపర్తి, జూన్ 16 (ప్రజాజ్యోతి):** గ్రామ దేవతలు పట్టణ ప్రజలకు రక్షణ కవచాలుగా నిలుస్తాయని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. మృగశిర కార్తె సందర్భంగా మంగళవారం పట్టణంలోని 23వ వార్డులో ఉన్న జమ్ములమ్మ ఆలయాన్ని సందర్శించిన ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో ఆలయ నిర్మాణం కోసం రూ.5 లక్షలు కేటాయించి అభివృద్ధికి కృషి చేశామని తెలిపారు. భవిష్యత్తులో కూడా ప్రత్యేక ప్రణాళికతో ఆలయ అభివృద్ధికి సహకరిస్తానని హామీ ఇచ్చారు. జమ్ములమ్మ దేవత ఆశీస్సులతో పట్టణ ప్రజలు పాడిపంటలతో, సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. మాజీ మంత్రి నిరంజన్ రెడ్డికి స్థానిక నాయకులు మెకానిక్ శ్రీను, ఉంగ్లం తిరుమల్, నందిమల్ల శారదా–అశోక్ ఘన స్వాగతం పలికి ఆలయానికి ఆహ్వానించారు. కార్యక్రమంలో గట్టు యాదవ్, వాకిటి శ్రీధర్, నందిమల్ల అశోక్, సబ్బిరెడ్డి యుగంధర్ రెడ్డి, శ్రీనివాస్‌పూర్ నరసింహ, వీరసాగర్, సూర్యవంశం గిరి, చిట్యాల రాము, పెద్దముక్కల రవి, ఇమ్రాన్, మునికుమార్, చెన్నారెడ్డి, రవీందర్ రెడ్డి, ఎంటల్ల శ్రీను, గౌనికాడి యాదయ్య, తోట శ్రీను, కుమ్మరి రామస్వామి తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారులకు అక్షరాభ్యాసం నిర్వహించిన ఉపాధ్యాయులు



**అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) జూన్ 16:** పాఠశాలలు పునఃప్రారంభమైన అనంతరం రెండవ రోజున జోగులాంబ గద్వాల జిల్లా ఆలంపూర్ నియోజకవర్గం ఇటిక్యాల మండలం గోపాల్ దీన్నే గ్రామంలో పి.ఎస్.పాఠశాలలో నూతనంగా ప్రవేశించిన చిన్నారులకు ఉపాధ్యాయులు సంప్రదాయబద్ధంగా అక్షరాభ్యాస కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులకు పలకలు, పుస్తకాలు అందజేసి "ఓం", "అ", "ఆ" వంటి తొలి అక్షరాలను దిద్దించారు. ఉపాధ్యాయులుమాట్లాడుతూ, అక్షరాభ్యాసం అనేది విద్యా జీవితానికి తొలి మెట్టు. చిన్నారులు క్రమశిక్షణతో చదువుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, తల్లిదండ్రులు పిల్లలను ప్రతిరోజూ పాఠశాలకు పంపిస్తూ వారి విద్యాభివృద్ధికి సహకరించాలని"సూచించారు. ఈ కార్యక్రమంలో తల్లిదండ్రులు పాల్గొని చిన్నారులకు ఆశీర్వాదాలు అందించగా, పాఠశాల ప్రాంగణం ఆనందోత్సాహాలతో కళకళలాడింది. విద్యార్థుల భవిష్యత్తు బంగారుమయం కావాలని ఉపాధ్యాయులు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయుడు రాఘవేందర్ రెడ్డి. ఉపాధ్యాయుడు గోపి, అంగన్వాడి టీచర్ మార్తమ్మ, గ్రామ సెక్రెటరీ రామకృష్ణ, గ్రామ సర్పంచ్ భర్త సర్వారెడ్డి, మహేశ్వర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడి టీచరా... మజాకా..!

- గంటల తరబడి నీటిలో యోగాసనాలు
- అంగన్వాడీ టీచర్ డోకూరు కవిత
- ఘనంగా యోగ డే దినోత్సవ వేడుకలు







**నాగర్ కర్నూల్ జూన్ 16 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట పట్టణ కేంద్రానికి చెందిన 9వ సెంటర్ అంగన్వాడి టీచర్ డోకూరు కవిత యోగ దినోత్సవం పురస్కరించుకొని.. మంగళవారం అచ్చంపేట పట్టణ కేంద్రంలోని ఓ స్విమ్మింగ్ పూల్ లో నీటి లోపల యోగాసనాలు వేసి, అంగన్వాడీ టీచర్ మజాకా అన్న చందసంగ...యోగా డేను నిర్వహించుకున్న ఘటన అచ్చంపేటలో చోటుచేసుకుంది. ఇదిలా ఉండగా నీటి పై యోగాసనాలు వేస్తూ... నీటిపై గంటల తరబడి యోగాసనాలు వేస్తూ, పట్టణ ప్రజల మన్ననాలు పొందుతున్నది. అదే విధంగా ప్రతి సంవత్సరం యోగ డే దినాన్ని పురస్కరించుకొని ఆసనాలు వేస్తూ ఎంతోమందికి ఆదర్శంగా నిలిచింది. దీంతో నల్లమల్ల లోని కవులు మేధావులు సీనియర్ సిటిజన్స్ డోకూరు కవితకు అభినందనలు తెలిపారు.

## వనపర్తి మహిళా డిగ్రీ కళాశాలకు అత్యుత్తమ ఫలితాలు

- పాలమూరు యూనివర్సిటీ పరిధిలో 70 శాతం ఉత్తీర్ణత
- విద్యార్థినులను అభినందిస్తున్న కళాశాల యాజమాన్యం

**వనపర్తి, జూన్ 16 (ప్రజాజ్యోతి):** వనపర్తి నందిహిల్స్‌లోని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల 2025–26 విద్యాసంవత్సర ఫలితాల్లో విశేష ప్రతిభ కనబరిచింది. పాలమూరు విశ్వవిద్యాలయం పరిధిలో నిర్వహించిన డిగ్రీ పరీక్షల్లో కళాశాల 70 శాతం ఉత్తీర్ణత సాధించింది. కళాశాలకు చెందిన విద్యార్థినులు అత్యుత్తమ ఫలితాలు సాధించి ప్రతిభ చాటుకున్నారు. బీజెడ్సీ ఇంగ్లీష్ మీడియం విద్యార్థిని తహనియత్ కౌసర్ 9.76 ఎస్‌జీపీఏతో ప్రథమ స్థానం సాధించింది. బీఏ విద్యార్థినులు సమ్రీన్ బేగం, ఏ. పూజితలు 9.44 ఎస్‌జీపీఏతో సంయుక్తంగా ద్వితీయ స్థానంలో నిలిచారు. అలాగే ఎంపీసీఎస్ విభాగానికి చెందిన జెనాబ్, కె. కీర్తన, ఫర్హానా బేగంలు 9.40 ఎస్‌జీపీఏతో తృతీయ స్థానం దక్కించుకుని కళాశాల ఖ్యాతిని మరింత పెంచారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి. ఈశ్వరయ్య, వైస్ ప్రిన్సిపాల్ ఈ. రామరాజు యాదవ్, అకాడమిక్ కోఆర్డినేటర్ డాక్టర్ కె. దామోదర్ రెడ్డి, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది ఉత్తీర్ణులైన విద్యార్థినులను అభినందించి, భవిష్యత్‌లో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

## మిషన్ భగీరథ పైపులకు రక్షకట్టి జల సంరక్షణ ప్రతిజ్ఞ

- హర్ ఘూర్ జల ఉత్సవాలలో అవగాహన ర్యాలీ
- నీటి పొదుపుపై ప్రజలకు పిలుపు



**వీపనగండ్ల ప్రజా జ్యోతి రిపోర్టర్.** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న హర్ ఘూర్ జల కార్యక్రమంలో భాగంగా మిషన్ భగీరథ వాటర్ ఉత్సవాలను మండల పరిధిలోని గోపాల్ దీన్నే గ్రామంలో వాటర్ ట్యాంకు వద్ద మిషన్ భగీరథ పైపులకు రక్ష కట్టి జల సంరక్షణ ప్రతిజ్ఞ చేశారు. అనంతరం గ్రామంలో అవగాహన ర్యాలీ నిర్వహించి గ్రామపంచాయతీ కార్యాలయంలో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి గ్రామ సర్పంచ్ దొడ్ల కవిత, ఏఈ విశ్వనాథం ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి నీటి బొట్టు అమూల్యమైనదే నీటిని పొదుపుగా వినియోగించుకోవడంతో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని వారు ప్రజలకు సూచించారు. మిషన్ భగీరథ ద్వారా అందుతున్న స్వచ్ఛమైన తాగునీటిని సంరక్షించుకోవాలని నీటి వృథాను నివారించాలని పిలుపునిచ్చారు. ఇందులో భాగంగా వాటర్ సిబ్బంది రాజన్ గౌడ్, శేఖర్ యాదవు ను శాలువతో సన్మానించి వారి సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి కర్ణాకర్ ఉపసర్పంచ్ వెంకటయ్య రైతు సంఘం జిల్లా అధ్యక్షులు డి బాల్ రెడ్డి వార్డు సభ్యులు చంద్రయ్య బక్కయ్య గ్రామ రైతులు మహిళలు అంగన్వాడి టీచర్లు ఆశ వర్కర్లు గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందాలి

- ప్రభుత్వ విప్ యెన్నం శ్రీనివాస్ రెడ్డి



**మహబూబ్‌నగర్, జూన్ 16 ( ప్రజా జ్యోతి బ్యూరో )** అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా చర్యలు తీసుకుంటున్నామని ప్రభుత్వ విప్, మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మహబూబ్‌నగర్ నగరంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో హన్వాడ మండలానికి చెందిన 26 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి , షాదీ ముబారక్ పథకాల కింద చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు. ఆయన మాట్లాడు తూ మహిళా సాధికారత కోసం ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందన్నారు. ఆర్థికంగా బలహీన వర్గాల కుటుంబాలకు అండగా నిలుస్తూ, ఆడబిడ్డల వివాహాలకు ఆర్థిక సహాయం అందించడం ద్వారా సమాజంలో సమానత్వం తీసుకురావడమే కళ్యాణ లక్ష్మి , షాదీ ముబారక్ పథకాల ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు. ఈ సంక్షేమ పథకాలు పేద కుటుంబాలపై ఉన్న ఆర్థిక భారాన్ని తగ్గించడంలో కీలక పాత్ర పోషిస్తున్నాయని, అర్హులైన ప్రతి ఒక్కరూ ఈ పథకాల ప్రయోజనాలను పొందాలని సూచించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రతి సంక్షేమ పథకం నిజమైన లబ్ధిదారులకు చేరేలా అధికారులు కృషి చేయాలని ఆదేశించారు. మల్లు నర్సింహ్మారెడ్డి, వి. మహేందర్, యాదిరెడ్డి, నవనీత, టంకర కృష్ణయ్య యాదవ్, జె. వెంకటయ్య, బొట్టు శ్రీను, దీప్తి రఘురాం గౌడ్, సత్యం, రామకృష్ణ, చెన్నయ్య, రాములు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## మండికారి బాలాజీ... కవితకి టాప్ 20 లో స్థానం



**నాగర్ కర్నూల్ జూన్ 16 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** ఎంతో ప్రసిద్ధిగాంచిన అంతర్జాతీయ సాహితి సమస్య అయిన శ్రీ శ్రీ కళావేదిక వారు... ఏడవ ప్రపంచ తెలుగు సాహిత్య మహాసభల కార్యక్రమం సందర్భంగా తెలుగు భాషపై నిర్వహించిన ప్రత్యేక కవిత పోటీలలో ఎందరో కవులు పాల్గొనగా మంగళవారం ప్రకటించిన ఫలితాలు నల్లమల్ల ప్రాంతానికి చెందిన కవి చిత్రకారుడు ప్రముఖ సామాజికవేత్త, రాజకీయ విశ్లేషకుడు మండికారి బాలాజీ రాసిన కవితకు టాప్ 20 లో స్నానం దక్కిందని బండికారి బాలాజీ ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ సందర్భంగా బాలాజీ శ్రీ శ్రీ కళావేదిక అంతర్జాతీయ చైర్మన్ డాక్టర్ కత్తి పంట ప్రతాప్కి, జాతీయ అధ్యక్షుడు శ్రీమతి ఈశ్వరీ భూషణం, ప్రధాన కార్యదర్శి పార్థసారధులకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. నల్లమల్ల కవి మండికారి బాలాజీకి ప్రపంచ మేధావులు సామాజికవేత్తలు వివిధ సామాజిక సంఘం నాయకులు అచ్చంపేట సీనియర్ సిటిజల్లు హర్షం వ్యక్తం చేశారు

# పూడూరులో టీబీ నిర్ధారణ అవగాహన కార్యక్రమం

- టిబీ వ్యాధి సోకిన బాధితులకు ప్రతినెల ప్రభుత్వం 1000 రూపాయలు పౌష్టిక ఆహారం కోసం అందజేస్తుంది
- -టీబీ వ్యాధి బాధితులు బహిరంగంగా ఎక్కడపడితే అక్కడ ఉమ్మి వేయరాదు





**గద్వాల (ప్రజా జ్యోతి) జూన్ 16:** గద్వాల నియోజక వర్గం పూడూరు పూడూరు గ్రామపంచాయతీ పరిధిలోని మంగళవారం క్షయవ్యాధి (టీబీ) నిర్మూలన లక్ష్యంగా వైద్యాధికారుల ఆదేశాల మేరకు పూడూరు గ్రామంలో గ్రామ సర్పంచ్ బుజ్జన్న ఆధ్వర్యంలో వైద్య సిబ్బంది యాక్టివ్ కేస్ ఫైండింగ్ ఏసిఎఫ్ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా టీబీ వ్యాధిపై ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించడంతో పాటు అనుమానితుల నుంచి కఫ (తెమడ) నమూనాలను సేకరించి వ్యాధి నిర్ధారణ కోసం ప్రయోగశాలకు పంపించారు.

వైద్య సిబ్బంది మాట్లాడుతూ,ధూమపానం, మద్యపానం చేసే వారు,రోగనిరోధక శక్తి తక్కువగా ఉన్న వారు, హెచ్ఐవీ/ఎయిడ్స్ బాధితులు,మధుమేహ వ్యాధిగ్రస్తులు,దీర్ఘకాలిక జబ్బులతో బాధపడుతున్న వారు,పోషకాహార లోపంతో ఉన్నవారు,వలస కార్మికులు వంటి వారిలో టీబీ వచ్చే ప్రమాదం ఎక్కువగా ఉంటుందని తెలిపారు.

టీబీ సోకిన వ్యక్తులు బహిరంగ ప్రదేశాల్లోఉమ్మివేయకుండా జాగ్రత్తలుతీసుకోవాలని,వైద్యులు సూచించిన విధంగా ఆరు నెలల పాటు క్రమం తప్పకుండా మందులు వాడితే వ్యాధి పూర్తిగా నయం అవుతుందని వివరించారు.టీబీ వ్యాధి జుట్టు,గోళ్లు మినహా శరీరంలోని పలు అవయవాలకు వ్యాపించే అవకాశం ఉందని, ముఖ్యం గా ఊపిరితిత్తులు,పేగులు, ఎముకలు,మూత్రపిండాలు, మెదడు,వెన్నెముక, శోషరస గ్రంథులను ప్రభావితం చేయవచ్చని పేర్కొన్నారు.రెండు వారాలకు పైగా దగ్గు,జ్వరం,దగ్గినప్పుడు కఫంలో రక్తం పడటం,ఆకలి మందగించడం,బరువు తగ్గడం,రాత్రిపూట చెమటలు పట్టడం, ఛాతినొప్పి, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది, మెడ భాగంలో వాపు, త్వరగా అలసిపోవడం వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే సమీప ప్రభుత్వ ఆసుపత్రిని సంప్రదించాలని సూచించారు.టీబీ బాధితులకుపోషకాహారం తీసుకునేందుకు ప్రభుత్వం చికిత్స పూర్తయ్యే వరకు ప్రతి నెల రూ.1000 ఆర్థిక సహాయంఅందజేస్తోందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బుజ్జన్న, గ్రామ సెక్రెటరీ ఆంజనేయులు,డాక్టర్ పట్నం రవికుమార్, పీడీఎంఓ, టీబీ సూపర్వైజర్ కృష్ణయ్య, పీహెచ్ఎన్ నర్సమ్మ, హెచ్ఈఓ,ఏఎన్ఎంలు స్వర్ణలత, హన్నమ్మ, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## పంచాయతీ కార్యదర్శి నీ సన్మానించిన సర్పంచ్



**కొల్లాపూర్ జూన్ 16 ప్రజాజ్యోతి** కొల్లాపూర్ నియోజక వర్గం కొల్లాపూర్ మండలం సోమశిల గ్రామ పంచాయతీ కార్యదర్శి గా నూతనంగా బాధ్యతలు చేపట్టిన సాదిక్ పాషాను గ్రామపంచాయతీ తరపున ఘనంగా స్వాగతం పలికి శాలువాతో సన్మానించిన సోమశిల గ్రామ సర్పంచ్ కాటం వెంకటలక్ష్మి. కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఖాదర్ పాషా.వార్డు సభ్యులు. అంగన్వాడి టీచర్లు. ఆశ వర్కర్లు. గ్రామ పంచాయతీ సిబ్బంది. గ్రామ యువకులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## దూకుడు పెంచిన ఎం ఈ ఓ లక్ష్మణ్ సింగ్

- గుర్తింపు లేని ఆర్జిన్ ఇంటర్నేషనల్ స్కూల్‌పై పోలీసులకు ఫిర్యాదు



**మహబూబ్‌నగర్, జూన్ 16 ( ప్రజా జ్యోతి బ్యూరో)** అనుమతులు, గుర్తింపు లేకుండా నిర్వహిస్తున్న ఆర్జిన్ ఇంటర్నేషనల్ స్కూల్‌పై విద్యాశాఖ అధికారులు కఠిన చర్యలు చేపట్టారు. జిల్లా విద్యాశాఖ అధికారి విజయకుమారి ఆదేశాల మేరకు మండల విద్యాధికారి లక్ష్మణ్ సింగ్ నేతృత్వంలో అధికారులు మంగళవారం తనిఖీలు నిర్వహించారు. అప్పన్నపల్లి గ్రామంలో నిర్వహిస్తున్న ఆర్జిన్ ఇంటర్నేషనల్ స్కూల్‌కు సంబంధిత శాఖల నుంచి అవసరమైన గుర్తింపు (రికగ్నైజేషన్) లేదని గుర్తించిన అధికారులు పాఠశాలను సీజ్ చేశారు. అనంతరం పాఠశాల యాజమాన్యంపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని మహబూబ్‌నగర్ రూరల్ పోలీస్ స్టేషన్‌లో అధికారిక ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఎంఈవో లక్ష్మణ్ సింగ్ మాట్లాడుతూ, ప్రభుత్వ అనుమతులు లేకుండా పాఠశాలలు నిర్వహించడం విద్యా చట్టాల ఉల్లంఘన అని అన్నారు. విద్యార్థుల భవిష్యత్తుతో ముడిపడిన అంశాల్లో రాజీ పడబోమని స్పష్టం చేశారు. అనుమతులు లేకుండా విద్యాసంస్థలను ప్రారంభించే యాజమాన్యాలపై కఠిన చర్యలు కొనసాగుతాయని హెచ్చరించారు. తల్లిదండ్రులు తమ పిల్లలను గుర్తింపు పొందిన పాఠశాలల్లోనే చేర్పించాలని సూచించారు. ఈ తనిఖీల్లో కాంప్లెక్స్ సీఆర్పీలు గీత, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## భూత్పూర్ ఫ్లైఓవర్ వద్ద ఘోర ప్రమాదం..

- ఘటనాస్థలాన్ని పరిశీలించిన జిల్లా ఎస్పీ



**మహబూబ్‌నగర్, జూన్ 16 (ప్రజా జ్యోతి బ్యూరో)** మహబూబ్‌నగర్ జిల్లా భూత్పూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని జాతీయ రహదారి–44పై భూత్పూర్ ఫ్లైఓవర్ సమీపంలో ఇటీవల జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ముగ్గురు యువకులు మృతి చెందిన ఘటనపై జిల్లా ఎస్పీ దరావత్ జానకి మంగళవారం ప్రమాద స్థలాన్ని సందర్శించి పరిశీలించారు. వివరాల ప్రకారం, అమిస్తాపూర్ గ్రామానికి చెందిన ముగ్గురు యువకులు ద్విచక్ర వాహనంపై కర్నూలు నుంచి మహబూబ్‌నగర్ వైపు ప్రయాణిస్తుండగా, ఫ్లైఓవర్ సమీపంలో రహదారిపై నిలిపి ఉంచిన లారీని వెనుక నుంచి ఢీకొట్టారు. ఈ ప్రమాదంలో ఇద్దరు యువకులు అక్కడికక్కడే మృతి చెందగా, తీవ్ర గాయాలతో చికిత్స పొందుతున్న మరో యువకుడు అనంతరం మృతి చెందాడు. ప్రమాద ఘటనపై స్పందించిన జిల్లా ఎస్పీ సంఘటనా స్థలాన్ని పరిశీలించి, భూత్పూర్ సబ్ఇన్‌స్పెక్టర్‌ను ప్రమాదానికి సంబంధించిన పూర్తి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రమాదానికి గల కారణాలు, సంఘటన అనంతరం చేపట్టిన చర్యలు, కేసు దర్యాప్తు పురోగతిపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ జాతీయ రహదారులపై ప్రయాణించే వాహనదారులు ముఖ్యంగా రాత్రి వేళల్లో మరింత అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అధిక వేగం, నిర్లక్ష్యపు డ్రైవింగ్ ప్రాణాంతక ప్రమాదాలకు దారితీస్తాయని హెచ్చరించారు. రోడ్డు భద్రతా నియమాలను తప్పనిసరిగా పాటించడం, వాహనాన్ని నియంత్రిత వేగంతో నడపడం, ముందున్న పరిస్థితులను గమనిస్తూ ప్రయాణించడం ద్వారా ఇలాంటి విషాద ఘటనలను నివారించవచ్చని ఎస్పీ పేర్కొన్నారు. ప్రజలు రోడ్డు భద్రత పట్ల బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ఎస్పి పిలుపునిచ్చారు.

## గుంతలమయంగా ఉన్న రోడ్డుకు మట్టి వేసిన మండల పార్టీ అధ్యక్షుడు చెన్నయ్య సాగర్



**నర్వ జూన్ 16 ప్రజా జ్యోతి** నారాయణపేట జిల్లా నర్వ మండలం కేంద్రం నుండి లక్కర్దుడి గ్రామానికి వెళ్లే మెటల్ రోడ్డు గుంతల మయంగా మారడంతో వాహనదారుల రాకపోకలకు ఇబ్బందికరంగా ఉన్న రోడ్డుపై మట్టి వేయాలని ఆ గ్రామాల ప్రజలు మండల పార్టీ అధ్యక్షుడు చెన్నయ్య సాగర్ దృష్టికి తీసుకురాగా తక్షణమే స్పందించిన ఆయన సొంత ఖర్చులతో ట్రాక్టర్ల ద్వారా ఆ రోడ్డు పొడవున మట్టిని వేయించి ప్రజల రాకపోకల ఇబ్బందులను తీర్చారు ఈ సందర్భంగా ఆయనకు గ్రామాల ప్రజలు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు

## ఏఎస్సై సమద్ కుటుంబానికి పోలీసు శాఖ అండ:జిల్లా ఎస్పీ టి.శ్రీనివాసరావు

**గద్వాల జూన్ 16 (ప్రజా జ్యోతి ప్రతినిధి):** రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన జోగులాంబ గద్వాల జిల్లా పోలీసు శాఖకు చెందిన ఏఎస్సై ఎం.ఏ.సమద్ కుటుంబానికి రూ.5 లక్షల వ్యక్తిగత ప్రమాద బీమా చెక్కును జిల్లా ఎస్పీ టి. శ్రీనివాసరావు అందజేశారు.గత ఏడాది మే నెలలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఏఎస్సై ఎం.ఏ.సమద్ మృతి చెందిన విషయం తెలిసిందే.ఈ నేపథ్యంలో చీఫ్ ఆఫీస్ వెల్ఫేర్ గ్రూప్ పర్సనల్ యాక్సిడెంట్ ఇన్సూరెన్స్ పథకం కింద ఆయన భార్య సజిదా సుల్తానాకు రూ.5 లక్షల బీమా చెక్కును మంగళవారం జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పీ అందజేశారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ,ఈ ఆర్థిక సహాయం సమద్ కుటుంబానికి కొంత భరోసాను కల్పిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.జిల్లా పోలీసు శాఖ తరపున కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ,భవిష్యత్తులో కూడా అవసరమైన సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ బి.సతీష్ కుమార్,ఆఫీస్ సూపరింటెండెంట్ బి.నాగమణి,జూనియర్ అసిస్టెంట్ గాయత్రి తదితరులు పాల్గొన్నారు.



## జడ్చర్లలో పాఠశాలలను సందర్శించిన డీఈవో విజయకుమారి



**జడ్చర్ల, జూన్ 16 ( ప్రజా జ్యోతి )** జిల్లా విద్యాశాఖ అధికారి ఐ. విజయకుమారి జడ్చర్ల మండలంలోని పలు ప్రభుత్వ పాఠశాలలను మంగళవారం సందర్శించి విద్యా కార్యక్రమాల అమలు తీరును పరిశీలించారు. ముందుగా పోలేపల్లి ప్రభుత్వ పాఠశాలలో నిర్వహించిన అసెంబ్లీలో పాల్గొని 2026–27 విద్యా సంవత్సరానికి సంబంధించిన పాఠ్యపుస్తకాలు, నోట్‌బుక్స్ పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. విద్యార్థులకు ప్రభుత్వం అందిస్తున్న సదుపాయాలను సద్వినియోగం చేసుకొని విద్యలో రాణించాలని సూచించారు. అనంతరం గంగాపూర్ జడ్పీహెచ్ఎస్‌ను సందర్శించి తరగతి గదుల్లో జరుగుతున్న బోధనను పరిశీలించారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడంలో ఉపాధ్యాయులు మరింత కృషి చేయాలని, అభ్యాస ఫలితాల మెరుగుదలకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని సూచించారు. రామస్వామి గుట్ట తండా ప్రాథమిక పాఠశాలలో బోధన–అభ్యాస ప్రక్రియతో పాటు పాఠశాల మౌలిక సదుపాయాలను పరిశీలించారు. పాఠశాలలో అందుబాటులో ఉన్న టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్ (టీఎల్ఎం)ను, గ్రామస్థులు అందిస్తున్న సహకారాన్ని ఆమె అభినందించారు. చివరిగా పెద్ద ఆదిరాల జడ్పీహెచ్ఎస్‌ను సందర్శించిన డీఈవో, ఎస్ఎస్‌సీ జిల్లా టాపర్ విద్యార్థిని ఆరాధ్యను ఘనంగా సన్మానించారు. ఆమె సాధించిన విజయాన్ని అభినందిస్తూ, ఇతర విద్యార్థులు కూడా ఉన్నత లక్ష్యాలతో కృషి చేసి విద్యలో ప్రతిభ కనబరచాలని సూచించారు. ఈ సందర్భంగా డీఈవో విజయకుమారి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య, పరిశుభ్రమైన వాతావరణం, సమర్థవంతమైన బోధన అందించేందుకు ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, ప్రజాప్రతినిధులు సమిష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి అందరూ సహకరించాలని కోరారు

## జూన్ 20న జాతీయ లోక్ అదాలత్-కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలి:ఎస్పీ టి.శ్రీనివాసరావు

- రాజీ మార్గమే రాజమార్గం- త్వరిత న్యాయ పరిష్కారానికి లోక్ అదాలత్ ఉత్తమ వేదిక



**గద్వాల జూన్ 16(ప్రజా జ్యోతి ప్రతినిధి):** ప్రజల న్యాయ సంబంధిత సమస్యలను త్వరితగతిన, సులభతరంగా పరిష్కరించేందుకు ఈ నెల 20న నిర్వహించనున్న రెండవ జాతీయ లోక్ అదాలత్‌ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఎస్పీ టి.శ్రీనివాసరావు పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,జూన్ 20న నిర్వహించే జాతీయ లోక్ అదాలత్ ప్రజలకు తమ న్యాయపరమైన సమస్యలను పరస్పర రాజీ ద్వారా వేగంగా పరిష్కరించుకునేందుకు ఒక మంచి అవకాశమని తెలిపారు.కోర్టుల్లో పెండింగ్‌లో ఉన్న వివిధ రకాల కేసులను తక్కువ సమయంలో పరిష్కరించుకునే అవకాశం ఈ వేదిక ద్వారా లభిస్తుందని పేర్కొన్నారు. లోక్ అదాలత్ ద్వారా ట్రాఫిక్ చలానాలు,స్వల్ప క్రిమినల్ కేసులు,సివిల్ వివాదాలు,కుటుంబ సమస్యలు తదితర అంశాలను సులభంగా పరిష్కరించుకోవచ్చని తెలిపారు.దీనివల్ల ప్రజలు కోర్టుల చుట్టూ తిరిగే ఇబ్బందులు తగ్గడంతో పాటు సమయం,వ్యయం రెండూ ఆదా అవుతాయని వివరించారు.లోక్ అదాలత్ ఒక శాంతియుత,రాజీ ఆధారిత పరిష్కార విధానమని,ఇరుపక్షాల పరస్పర అంగీకారంతో సమస్యలను స్నేహపూర్వకంగా పరిష్కరించుకునే అవకాశం ఉంటుందని ఎస్పీ పేర్కొన్నారు.ఈ విధానం ద్వారా కోర్టుల్లో పెండింగ్ కేసుల భారం తగ్గడంతో పాటు ప్రజల్లో పరస్పర సౌహార్ద వాతావరణం నెలకొంటుందని అన్నారు.కోర్టుల్లో పెండింగ్‌లో ఉన్న కేసులను త్వరగా పరిష్కరించుకోవాలనుకునే వారు ఈ అవకాశాన్ని తప్పకుండా వినియోగించుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.ప్రజలకు త్వరిత న్యాయం అందించడంలో లోక్ అదాలత్ కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు.ప్రజల సమస్యల పరిష్కారమే పోలీసు శాఖ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేసిన ఎస్పీ,జిల్లా ప్రజలు పెద్ద సంఖ్యలో జాతీయ లోక్ అదాలత్‌లో పాల్గొని తమ సమస్యలకు శాంతియుత పరిష్కారం పొందాలని కోరారు.

## బోయపల్లి ప్రాథమిక పాఠశాల పనితీరు భేష్ : డీఈవో విజయకుమారి




**మహబూబ్‌నగర్, జూన్ 16 ( ప్రజా జ్యోతి బ్యూరో )** ప్రభుత్వ పాఠశాలల్లోనే అత్యున్నత బోధనా ప్రమాణాలతో నాణ్యమైన విద్య అందుతోందని, ఆ స్థాయిలో రాణిస్తూ ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా విద్యా సేవలు అందిస్తున్న బోయపల్లి ప్రాథమిక పాఠశాల పనితీరు ప్రశంసనీయమని జిల్లా విద్యాశాఖ అధికారి విజయకుమారి అన్నారు. మంగళవారం బోయపల్లి ప్రాథమిక పాఠశాలలో నిర్వహించిన సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతనంగా పాఠశాలలో చేరిన విద్యార్థులతో అక్షరాలు దిద్దించి అక్షరాభ్యాసం చేయించి ఆశీర్వదించారు. అనంతరం పాఠశాలలోని అన్ని తరగతి గదులను సందర్శించి విద్యార్థుల విద్యా ప్రతిభను పరిశీలించారు. విద్యార్థులతో పాఠాలు చదివించి, రాయించి వారి అభ్యాస సామర్థ్యాన్ని అంచనా వేశారు. విద్యార్థుల ప్రతిభను అభినందిస్తూ మరింత కృషి చేయాలని ప్రోత్సహించారు. ఉపాధ్యాయులతో సమావేశమై బోధనలో నాణ్యత పెంపు, విద్యార్థుల అభ్యాస స్థాయిల మెరుగుదల, పాఠశాల అభివృద్ధికి సంబంధించిన పలు సూచనలు చేశారు. విద్యార్థుల సమగ్ర వికాసానికి ఉపాధ్యాయులు అంకితభావంతో పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీఎంఓ సుధాకర్, ఎంఈవో లక్ష్మణ్ సింగ్, పాఠశాల ఎల్ఎఫ్ఎల్ హెచ్ఎం హరినాథ్, ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ టీచర్లు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## వర్షాకాలంలో విద్యార్థుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ అవసరం

- జిల్లా ఎస్సీ అభివృద్ధి అధికారి రాంజీ రావు



**వనపర్తి, జూన్ 16 (ప్రజాజ్యోతి ):** వర్షాకాలంలో విద్యార్థుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని జిల్లా ఎస్సీ అభివృద్ధి అధికారి రాంజీ రావు అన్నారు. వనపర్తి జిల్లా ఎస్సీ అభివృద్ధి కార్యాలయంలో మంగళవారం వనపర్తి, కొత్తకోట పరిధిలో పనిచేస్తున్న వసతిగృహ సంక్షేమ అధికారులతో నెలవారీ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం వర్షాకాలం కావడంతో విద్యార్థులకు వివిధ రకాల వ్యాధులు సంక్రమించే అవకాశం ఉందన్నారు. హాస్టళ్లలో పరిశుభ్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. హాస్టల్ భవనాలు, పరిసరాలను ప్రతిరోజూ శుభ్రంగా ఉంచడంతో పాటు విద్యార్థుల ఆరోగ్య పరిస్థితులను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని అధికారులకు ఆదేశించారు. అనంతరం వసతిగృహ సంక్షేమ అధికారులు తమ హాస్టళ్లలో ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలను జిల్లా అధికారుల దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించాలని కోరారు. సమస్యల పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటామని అధికారులు హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో జిల్లా సహాయ ఎస్సీ అభివృద్ధి అధికారి రవీందర్ రెడ్డి, కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ కవిత, వనపర్తి, కొత్తకోట పరిధిలోని వసతిగృహ సంక్షేమ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## వర్షాకాలంలో అప్రమత్తంగా ఉండాలి – జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా



**మహబూబ్‌నగర్, జూన్ 16 (ప్రజా జ్యోతి బ్యూరో)** వర్షాకాలంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తూ ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా ఆదేశించారు. మంగళవారం ఐడీఓసీ కార్యాలయంలోని తన ఛాంబర్‌లో కలెక్టర్ అధ్యక్షతన, అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ ఆధ్వర్యంలో వర్షాకాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సమీక్షా సమావేశం నిర్వహించారు. సమావేశంలో సీఈఓ జడ్పీ (ఇన్‌చార్జి డీపీఓ), డీఎంహెచ్‌వో, డీఆర్‌డీఓ, పంచాయతీరాజ్ ఈఈ, జిల్లా వ్యవసాయ అధికారి, మహబూబ్‌నగర్, జడ్చర్ల, భూత్పూర్, దేవరకద్ర మున్సిపల్ కమిషనర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మండల స్థాయి డిజాస్టర్ మేనేజ్‌మెంట్ అధికారులు అన్ని లైన్ డిపార్ట్‌మెంట్ అధికారులతో సమీక్షా సమావేశాలు నిర్వహించి గత సంవత్సరంలో ఎదురైన సమస్యలు, వాటి పరిష్కారాలు, ఈ ఏడాది తీసుకోవాల్సిన ముందస్తు చర్యలపై చర్చించాలని సూచించారు. వర్షాకాలంలో ప్రజలకు అవసరమైన సమాచారం అందించేందుకు మండల, గ్రామ స్థాయి అధికారులు తమ సంప్రదింపు వివరాలను ప్రజలకు అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. ప్రతి రెండు రోజులకు ఒకసారి గ్రామాల్లో టామ్‌టామ్ నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. రోడ్లపై వర్షపు నీరు ప్రవహించే ప్రాంతాలు, కాజ్‌వేలు, ప్రమాదకర ప్రాంతాలను ముందుగానే గుర్తించి ప్రజలను అప్రమత్తం చేయాలని తెలిపారు. ఎక్కడైనా అనుకోని ఘటనలు జరిగితే వెంటనే స్పందించి ప్రాణ నష్టం జరగకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వర్షాకాలం దృష్ట్యా ప్రతి మండలంలో ఎంపీడీవో కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయాలని సూచించారు. గ్రామ స్థాయి నుంచి వచ్చే సమాచారాన్ని మండల, డివిజన్ స్థాయి అధికారులకు వేగంగా చేరవేయడం ద్వారా సమస్యలను త్వరితగతిన పరిష్కరించే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. జిల్లాలోని అన్ని మండల స్థాయి అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యలను వెంటనే పరిష్కరించాలని, విధుల్లో నిర్లక్ష్యం వహించే అధికారులపై శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు.

## సివిఆర్ భవన్ లో విద్యార్థులకు స్పోర్ట్స్ డ్రెస్సులు అందజేత

**నారాయణపేట ప్రతినిధి జూన్ 16 ప్రజా జ్యోతి** నారాయణపేట జిల్లా కేంద్రంలోని సివిఆర్ భవన్లో తెలంగాణ స్పోర్ట్స్ స్కూల్ వారి ఆధ్వర్యంలో హకీంపేట్ లోని విద్యార్థులకు స్పోర్ట్స్ స్కూల్ డ్రెస్సులను పంపిణీ చేయడం జరిగిందని అన్నారు , స్పోర్ట్స్ ఆదిత్లిక్స్ సెక్రటరీ రమణ, పీఈటి , నాగేందర్ టీచర్, పిడెంపల్లి సర్పంచ్, తాండ సర్పంచ్ శరన్ నాయక్, కాంగ్రెస్ పార్టీ నాయకులు జలీల్, శంకర్ తదితరులు పాల్గొన్నారు



## రాష్ట్ర నాలుగో మహాసభను జయప్రదం చేయండి: జిల్లా కార్యదర్శి దేశనాయక్



**అచ్చంపేట జూన్ 16 (ప్రజా జ్యోతి)** ఈనెల 21,22,23 ఉమ్మడి జిల్లా కేంద్రంలో జరగానున్న కార్మిక సంఘం రాష్ట్ర నాలుగో మహాసభలను జయప్రదం చేయాలని కామ్రేడ్లకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మంగళవారం మండల కేంద్రంలో పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశానికి కామ్రేడ్ ఎండి లాల్ మొహమ్మద్ అధ్యక్షత వహించగా, ముఖ్యఅతిథిగా జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దేశా నాయక్ హాజరై ప్రసంగించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహబూబ్నగర్ జిల్లా కేంద్రంలో బల్మూరు మండల కేంద్రం నుంచి అత్యధికంగా జన సమీకరణ చేయాలని ఆయన కోరారు.. అదే మాదిరిగా ఇరువ తేదీన జరిగే బహిరంగ సభలను జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ బహిరంగ సభకు త్రిపుర మాజీ ముఖ్యమంత్రి మాణిక్ సర్కార్ వస్తున్నారని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి శంకర్ నాయక్, సీనియర్ నాయకులు శివకుమార్ సిపిఎం పార్టీ నాయకులు శ్రవణ్ కుమార్, ఆంజనేయులు కృష్ణయ్య రాధాకృష్ణ రాజు తదితరులు ఉన్నారు

# గ్రామాల్లో ఒక్క ఓటు కూడా కోల్పోకుండా అప్రమత్తంగా ఉండాలి

- ప్రభుత్వ విప్ యెన్నం శ్రీనివాస్ రెడ్డి



**మహబూబ్‌నగర్, జూన్ 16 (ప్రజా జ్యోతి బ్యూరో)** గ్రామాల్లో ఒక్క ఓటు కూడా నష్టపోకుండా అప్రమత్తంగా ఉండాలని ప్రభుత్వ విప్, మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి బూత్ లెవల్ ఏజెంట్లకు (బీఎల్ఏలు) పిలుపునిచ్చారు. మహబూబ్‌నగర్ నగరంలోని సుదర్శన్ కన్వెన్షన్ హాల్‌లో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టీపీసీసీ) ఆధ్వర్యంలో నిర్వహించిన ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్)పై బీఎల్ఏలకు అవగాహన శిక్షణ శిబిరంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎస్ఐఆర్ ప్రక్రియ పేరుతో దేశంలోని కొన్ని రాష్ట్రాల్లో లక్షలాది ఓట్లను తొలగించిన ఉదాహరణలు ఉన్నాయని ఆరోపించారు. తమిళనాడు, పశ్చిమ బెంగాల్, మహారాష్ట్ర, బీహార్ రాష్ట్రాల్లో చోటుచేసుకున్న పరిణామాలను ప్రస్తావిస్తూ ప్రజాస్వామ్యాన్ని బలహీనపరిచే చర్యలను ఖండించారు. తెలంగాణలో కూడా ఇలాంటి పరిస్థితులు తలెత్తే అవకాశం ఉందని పేర్కొంటూ కేంద్ర ప్రభుత్వ విధానాలపై విమర్శలు గుప్పించారు. రాష్ట్రంలో ఒక్క ఓటరు కూడా తన ఓటు హక్కును కోల్పోకుండా కాపాడటం ప్రతి బీఎల్ఏ బాధ్యత అని స్పష్టం చేశారు. బీఎల్ఓలతో సమన్వయం చేసుకుంటూ వారు అందించే ఫారాలను ప్రజలతో సక్రమంగా నింపించి అధికారులకు సమర్పించేలా చూడాలని సూచించారు. ఓటర్లకు ఎల్లప్పుడూ అండగా నిలిచి వారిలో చైతన్యం కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. కేంద్ర ప్రభుత్వం ఎన్ని కుట్రలు చేసినా ప్రజల మద్దతుతో వాటిని తిప్పికొట్టాలని, వలస వెళ్లిన వారి వివరాలు కూడా ఓటర్ల జాబితాలో కొనసాగేందుకు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. గ్రామ స్థాయిలో ప్రతి ఓటరిని అప్రమత్తం చేయాలని, ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత విలువైనదని, దానిని కాపాడటం ప్రతి కార్యకర్త ధర్మమని పేర్కొన్నారు. అంతకుముందు బీఎల్ఏ శిక్షణ కమిటీ చైర్మన్, టి. రాంమోహన్ రెడ్డి బీఎల్ఏలకు శిక్షణ తరగతులు నిర్వహించారు. బీఎల్ఓలు గ్రామాలకు వచ్చినప్పుడు ఇతర పనులను పక్కన పెట్టి వారితో కలిసి ఎస్ఐఆర్ కార్యక్రమంలో చురుకుగా పాల్గొనాలని సూచించారు. నెల రోజులపాటు గ్రామాల్లోనే ఉండి ఓటర్ల వివరాలను సమగ్రంగా సేకరించాలని, అలసత్వం వహిస్తే పార్టీకి, ప్రజలకు నష్టం వాటిల్లే ప్రమాదం ఉందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సంజీవ్ ముదిరాజ్, గుమ్మల్ల మమత, వినోద్ కుమార్, మిథున్ రెడ్డి, వెంకటేశ్వర్లు, మల్లు నర్సింహ్మారెడ్డి, లక్ష్మణ్ యాదవ్, బెక్కెరి అనిత మధుసూదన్ రెడ్డి, పసుల రాజు, సత్తూర్ చంద్రకుమార్ గౌడ్, సాయిబాబా, రాములు యాదవ్, సురేందర్ రెడ్డి, వి. మహేందర్, ఫయాజ్, అజ్మత్ అలి, అవేజ్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ చైతన్యకు బైబై.. సర్కారు బడికి జై!

- కొప్పునూర్ ప్రభుత్వ పాఠశాలలో చేరిన ఇద్దరు చిన్నారులు



**చిన్నంబావి, జూన్ 16 (ప్రజా జ్యోతి)** ప్రభుత్వ పాఠశాలలపై పెరుగుతున్న నమ్మకానికి చిన్నంబావి మండల పరిధిలోని కొప్పునూర్ గ్రామంలో మరో నిదర్శనం కనిపించింది. గ్రామానికి చెందిన ఏ.కురుమయ్య గారు వనపర్తిలోని శ్రీ చైతన్య ప్రైవేట్ పాఠశాలలో చదువుతున్న తన ఇద్దరు పిల్లలు మేఘనాథ్ 3వ తరగతి, సాన్విత 1వ తరగతి లను అక్కడి నుంచి తీసి కొప్పునూర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో చేర్పించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు అనుకలి శివరాముడు, ఉపాధ్యాయుడు జి. మధు చిన్నారులకు ఆత్మీయ స్వాగతం పలికి అభినందించారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యతో పాటు మెరుగైన సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ప్రభుత్వ విద్యపై విశ్వాసం ఉంచి తమ పిల్లలను సర్కారు బడిలో చేర్పించిన తల్లిదండ్రులకు ధన్యవాదాలు తెలియజేశారు. మరింత మంది తల్లిదండ్రులు కూడా ప్రభుత్వ పాఠశాలలను ఆదర్శంగా తీసుకుని తమ పిల్లలను సర్కారు బడుల్లో చేర్పించాలని కోరారు.

# కలెక్టర్ ను మర్యాదపూర్వకంగా కలిసిన డీఎంహెచ్ వో శ్రీనివాసులు



**మహబూబ్ నగర్, జూన్ 16 (ప్రజా జ్యోతి బ్యూరో)** ఇటీవల మహబూబ్ నగర్ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిగా (డీఎంహెచ్ వో) బాధ్యతలు స్వీకరించిన డా. ఏ. శ్రీనివాసులు మంగళవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తాను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా డీఎంహెచ్ వో డా. ఏ. శ్రీనివాసులు కలెక్టర్ కు పూల మొక్కను అందజేసి, శాలువాతో సన్మానించారు. జిల్లాలో ప్రజారోగ్య సేవల మెరుగుదల, వైద్య ఆరోగ్య శాఖ కార్యక్రమాల అమలు, భవిష్యత్ కార్యాచరణ తదితర అంశాలపై వారు చర్చించినట్లు సమాచారం. జిల్లా అభివృద్ధి, ప్రజారోగ్య పరిరక్షణలో సమన్వయంతో పనిచేయాలని ఈ సందర్భంగా ఆకాంక్షించారు.

# ప్రభుత్వ పాఠశాలల్లోనే మన పిల్లలను చేర్పిద్దాం



**అడ్డాకుల, జూన్ 16 (ప్రజా జ్యోతి)** ప్రభుత్వ పాఠశాలల్లో మన పిల్లలను చేర్పించి వారి ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేయాలని అడ్డాకుల మండల కేంద్రంలోని ప్రజాప్రతినిధులు, మహిళా సంఘాల సభ్యులు పిలుపునిచ్చారు. మంగళవారం అడ్డాకుల మండల కేంద్రంలో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు పెంపు కోసం అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో అత్యాధునిక వసతులు, డిజిటల్ తరగతులు, ఉచిత పాఠ్యపుస్తకాలు, యూనిఫాంలు, పౌష్టికాహారం వంటి సదుపాయాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. పేద, ధనిక అనే తేడా లేకుండా ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్య అందించడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. గ్రామాల్లోని తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలలు కల్పిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకొని తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యాభ్యాసం ద్వారా విద్యార్థులకు మెరుగైన భవిష్యత్తు నిర్మాణం సాధ్యమవుతుందని, ప్రతి ఒక్కరూ విద్యాభివృద్ధికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో మహిళా సంఘాల సభ్యులు, ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# పెద్ద మునగాల్చేడ్ – ఇస్రంపల్లి గ్రామాల మధ్య దారి సమస్యకు పరిష్కారం



**అడ్డాకుల, జూన్ 16 (ప్రజా జ్యోతి)** అడ్డాకుల మండలంలోని పెద్ద మునగాల్చేడ్ – ఇస్రంపల్లి గ్రామాల మధ్య ఎన్నో రోజులుగా నెలకొన్న దారి సమస్యకు పరిష్కారం లభించడంతో రెండు గ్రామాల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. సమస్య పరిష్కారానికి కృషి చేసిన తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ & రైతు సంక్షేమ కమిషన్ సభ్యురాలు మరికంటి భవానీ రెడ్డికు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. గ్రామాల మధ్య దారి సమస్య పరిష్కారం కోసం మరికంటి భవానీ రెడ్డి స్థానిక ఎమ్మెల్యే మేఘా రెడ్డి, దేవరకద్ర శాసనసభ్యుడు మధుసూదన్ రెడ్డిలతో చర్చించి, తెలంగాణ రాష్ట్ర ప్రణాళిక సంఘం వైస్ చైర్మన్ చిన్న రెడ్డి సహకారంతో చర్యలు చేపట్టారు. అనంతరం మండల రెవెన్యూ అధికారులతో స్థల పరిశీలన నిర్వహించి, దారి మార్కింగ్ ప్రక్రియను పూర్తి చేయించారు. తదుపరి స్వంత నిధులతో దారి అభివృద్ధి పనులు చేపట్టేలా చర్యలు తీసుకుని సమస్యకు శాశ్వత పరిష్కారం చూపించారు. దీంతో పెద్ద మునగాల్చేడ్, ఇస్రంపల్లి గ్రామాల ప్రజలకు రాకపోకలు సులభతరమయ్యాయి. ప్రజల సమస్యలను గుర్తించి వెంటనే స్పందించి పరిష్కారం చూపిన మరికంటి భవానీ రెడ్డి సేవలను గ్రామస్తులు ప్రశంసించారు. ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి సహకరించిన గ్రామ సర్పంచ్ చిట్టిబాబు, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సుదర్శన్ రెడ్డి, గ్రామ నాయకులు, గ్రామ పెద్దలకు కూడా ప్రజలు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా పెద్ద మునగాల్చేడ్ – ఇస్రంపల్లి గ్రామాల ప్రజల తరఫున మరికంటి భవానీ రెడ్డి, ఎమ్మెల్యే మేఘా రెడ్డి, ప్రణాళిక సంఘం వైస్ చైర్మన్ చిన్న రెడ్డిలకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.

# స్టాప్ డయేరియా కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేయాలి

- డీఎంహెచ్ వో డా. ఏ. శ్రీనివాసులు



**మహబూబ్ నగర్, జూన్ 16 (ప్రజా జ్యోతి బ్యూరో)** బండ్లగేరి సమీపంలోని మాతా శిశు ఆరోగ్య సేవా కేంద్రం (ఎంసీహెచ్ సెంటర్)ను జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. ఏ. శ్రీనివాసులు మంగళవారం సందర్శించి ఆరోగ్య సిబ్బందితో అమలవుతున్న ఆరోగ్య కార్యక్రమాలను సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈరోజు నుంచి ప్రారంభమైన "స్టాప్ డయేరియా" కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని ఆదేశించారు. ఐదేళ్లలోపు చిన్నారులు డయేరియా బారిన పడకుండా ఆరోగ్యకరమైన ఆహారం, సురక్షితమైన తాగునీరు, పరిసరాల పరిశుభ్రతపై తల్లిదండ్రులకు విస్తృతంగా అవగాహన కల్పించాలని సూచించారు. గర్భిణీ స్త్రీల్లో రక్తహీనత నివారణకు ఐరన్ మాత్రలు క్రమం తప్పకుండా అందించాలని, టిటి ఇంజెక్షన్లను సమయానుకూలంగా ఇవ్వాలని ఆరోగ్య సిబ్బందికి సూచించారు. అలాగే చిన్నారులకు 100 శాతం టీకాలు నిర్ణీత షెడ్యూల్ ప్రకారం అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న మాతా శిశు సంక్షేమ కార్యక్రమాలను క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు చేసి తల్లి, శిశు ఆరోగ్య పరిరక్షణకు కృషి చేయాలని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆరోగ్య శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# పోక్సో కేసులో నిందితుడికి 20 ఏళ్ల కఠిన కారాగార శిక్ష

**మహబూబ్‌నగర్, జూన్ 16 (ప్రజా జ్యోతి బ్యూరో)** మహబూబ్‌నగర్ రూరల్ పోలీస్ స్టేషన్‌లో నమోదైన పోక్సో కేసులో నిందితుడికి గౌరవ ప్రత్యేక పోక్సో కోర్టు 20 సంవత్సరాల కఠిన కారాగార శిక్షతో పాటు రూ.1 లక్ష జరిమానా విధిస్తూ తీర్పు వెలువరించింది. పోలీసుల వివరాల ప్రకారం, మహబూబ్‌నగర్ రూరల్ పోలీస్ స్టేషన్‌లో క్రైం నంబర్ 592/2025గా కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. కేసు విచారణ అనంతరం నిందితుడిపై పటిష్టమైన సాక్ష్యాధారాలతో చార్జ్‌షీట్ దాఖలు చేశారు. మహబూబ్‌నగర్‌లోని ప్రత్యేక సెషన్స్ కోర్టు (రేప్ & పోక్సో కేసుల విచారణ) న్యాయమూర్తి తమన్ రాజ రాజేశ్వరి మంగళవారం తీర్పు వెలువరించారు. నిందితుడు నేరం చేసినట్లు రుజువుకావడంతో 20సంవత్సరాల కఠిన కారాగార శిక్షతో పాటు రూ.1,00,000 జరిమానా విధించారు. ఈ కేసు దర్యాప్తులో మహబూబ్‌నగర్ రూరల్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ గాంధీ నాయక్, రూరల్ పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్ఓ జి. విజయ్ కుమార్, ప్రత్యేక ప్రజా అభియోజకులు ఎం. జాన్, కోర్టు లైజన్ అధికారులు బాలకృష్ణ, కృష్ణయ్య, శంకర్, రహీమ్ మరియు కేసు డాక్యుమెంటేషన్‌లో సహకరించిన అశోక్ రెడ్డి కీలక పాత్ర పోషించినట్లు జిల్లా పోలీసు శాఖ తెలిపింది. నిందితుడికి శిక్ష పడేలా సమర్థవంతమైన దర్యాప్తు, సాక్ష్యాల సేకరణ, కోర్టులో సమన్వయం, సమర్థవంతమైన వాదనలు వినిపించిన అధికారులను జిల్లా ఎస్పీ దరావత్ జానకి అభినందించారు. బాలలపై జరిగే లైంగిక నేరాల పట్ల జిల్లా పోలీసు శాఖ అత్యంత కఠినంగా వ్యవహరిస్తోందని, ఇటువంటి కేసుల్లో వేగవంతమైన దర్యాప్తు నిర్వహించి నిందితులకు కఠిన శిక్షలు పడేలా చర్యలు కొనసాగిస్తామని ఎస్పీ తెలిపారు.